## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం : రాజయ్య

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 11 నెలల్లో రూ.85 వేల కోట్లు అప్పు చేసినా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇప్పగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి పేరుతో అప్పులు తెస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధిష్టానానికి కమీషన్లు ఇస్తూ తన పదవిని కాపాడుకుంటున్నాడని విమర్శించారు. కేసీఆర్ పాలనలో అప్పులు చేసినా అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి లక్షలాది ఎకరాలకు నీరందించామన్నారు. రూ.72 వేల కోట్లను రైతుబంధు పథకంలో అందించారని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయడంలేదన్నారు. 1994 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి శూన్యమని రాజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, కూడామాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేశ్, అరుణ్, మహిపాష, బొంకూరి మహేశ్, కనకం గణేశ్, గుండె మల్లేశ్, ఆకారపు అశోక్, చిట్టిబాబు, ఆకుల నర్సింహరాములు, మదార్, తిరుపతి, శివాజీ, విజేందర్ పాల్గొన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంపై డీఎంహెచ్‌వో ఆగ్రహం

బచ్చన్నపేట, నవంబర్ 5 : మండల కేంద్రంలోని సీహెచ్‌సీని మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున్‌రావు ఆకస్మికంగా సందర్శించారు. దవాఖానలో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. దవాఖానలో రాత్రి వేళలో వైద్యులు ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని మల్లికార్జున్ తెలిపారు. మూడు షిఫ్టులుగా డాక్టర్లు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలన్నారు. ఆసుపత్రి ఆవరణను, గదులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆశ వర్కర్లు గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్‌రెడ్డి, సృజన, ప్రసన్నకృష్ణ, సీహెచ్‌వో జంగమ్మ, అంబిక, ఫార్మాసిస్టు శ్రీనివాస్, స్టాఫ్ నర్సు శ్వేత, రోహిణి పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

దేవరుప్పుల, నవంబర్ 5: విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటర్ విద్య విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తుందన్నారు. డ్రగ్స్, గంజాయి, సిగరెట్లు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

బచ్చన్నపేట, నవంబర్ 5 : వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మండల కేంద్రంలో పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని పోచన్నపేటలో పార్టీ మండల మహాసభను రావుల రవీందర్‌రెడ్డి, ఎల్లయ్య, వెంకటవ్వ అధ్యక్షతన నిర్వహించారు. కనకారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలంలో రిజర్వాయర్ నిర్మించి చెరువులను నింపాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. నాయకులు చుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు, అన్నెబోయిన రాజు, రాములు , రవీందర్‌రెడ్డి, నర్సింహస్వామి, కావ్య, మురళి, మణి, రాజవ్వ, లక్ష్మి, కల్పన, ఈదమ్మ పాల్గొన్నారు.

## పోరాటయోధుడు నల్ల నర్సింహులుకు ఘన నివాళి

కొడకండ్ల, నవంబర్ 5 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు నల్ల నర్సింహులు 31వ వర్ధంతిని పద్మశాలి సంఘం నాయకులు నిర్వహించారు. మండల కేంద్రంలోని మార్కండేయ సంఘ భవనంలో మంగళవారం నల్ల నర్సింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చెన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థల సేకరణ

లింగాలఘనపురం, నవంబర్ 5 : మండలంలోని నెల్లుట్ల శ్రీనివాస్‌నగర్‌కు చెందిన నెల్లుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నెల్లుట్ల రవీందర్‌రావు మంగళవారం హైదరాబాద్‌లో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహరావు తనయుడు పీవీ ప్రభాకర్‌రావును కలిశారు. జనగామలో పీవీ విగ్రహ ప్రతిష్ఠాపనకు స్థలాన్ని సేకరించామని రవీందర్‌రావు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రభాకర్‌రావు పీవీ కాంస్య విగ్రహాన్ని ఇప్పించడంతో పాటు సభ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ I, **ROOPUREDDY JAYAPAL,** S/o **ROOPUREDDY MALLA REDDY** (Old Name), R/o H.No: 11-23-2342/4/1, Kalyani Nagar, Deshaipet Road, Warangal. I changed my name as **RUPIREDDY JAYAPAL,** S/o, **RUPIREDDY MALLAREDDY** (New name).
NTW-447

**CHANGE OF NAME**

★I , **BUSHRA** (New Name), Previously called **BUSHRA MEER YAKUB** (Old Name) R/o H.No. 11-23-1359/A, L.B. Nagar, Warangal Mandal, Warangal District-506002. TG, India Solemnly declare.
NTW-17347

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## కంఠమేశ్వరస్వామి కల్యాణానికి విరాళం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : మండలంలోని తాటికొండలో గౌడ కులస్తులు నిర్వహిస్తున్న కంఠమేశ్వరస్వామి కల్యాణానికి మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి దంపతులు రూ.51 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు గౌడ సంఘం అధ్యక్షులు బొంగోని యాదగిరికి విరాళం అందించారు. గ్రామస్తులందరిపై రేణుకా ఎల్లమ్మ, కంఠమహేశ్వరుడి దీవెనలు ఉండాలని వారు ఆకాంక్షించారు.

## మహిళ మృతి

జఫర్‌గఢ్, నవంబర్ 5 : ఆటో ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని వడ్లెగూడెంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్లెగూడేనికి చెందిన బండ్ల ఏసుమణి(50) బైక్‌పై తన కుమారుడితో కలిసి స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్తున్నది. ఈ క్రమంలో వెనుకనుంచి వచ్చిన ఆటో ఢీకొనడంతో ఏసుమణి తీవ్రంగా గాయపడింది. బాధితురాలిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందింది. దీనిపై పోలీసులను వివరణ కోరగా, ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## ఇల్లు దగ్ధం

రఘునాథపల్లి, నవంబర్ 5: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని గబ్బెటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పెండెల నరేశ్, సరిత దంపతులు మంగళవారం ఉదయం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. మధ్యాహ్న సమయంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు ఎగిసిపడి సామగ్రితోపాటు రూ. 35 వేలు నగదు మంటల్లో దగ్ధమైందని బాధితుడు నరేశ్ విలపిస్తూ చెప్పాడు. ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కట్ల సందానందం పరామర్శించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 5 : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత అధికారులతో ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యంలో సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మాయిశ్చర్ వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే విధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రవాణా చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని, ఆన్‌లైన్‌లో ఓపీఎంఎంఎస్ ఎంట్రీ చేయడంలో నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు. అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోకుండా రక్షణ కల్పించేందుకు అవసరమైన టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించినట్లు రైతులకు తెలుపాలని ఆయన ఆదేశించారు. అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కే గోపీరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్డీవో వసంత, తహసీల్దార్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలి**

ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి టీ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఇందుకోసం మిల్లర్ల నుంచి తప్పనిసరిగా బ్యాంకు గ్యారెంటీ తీసుకొని ధాన్యం కేటాయింపులు జరపాలని పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి ఇస్తున్న రూ.500 బోనస్‌పై రైతులకు సమాచారం అందించాలని తెలిపారు.

**నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వేను బుధవారం నుంచి జిల్లాలో చేపడుతున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. సర్వే నిర్వహణ కోసం జనగామ మున్సిపాలిటీ పరిధిలో 16084 ఇళ్లను గుర్తించగా, జిల్లాలోని అన్ని గ్రామీణ ప్రాంతాల పరిధిలో 146428 ఇళ్లను గుర్తించినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎన్యూమరేటర్ బ్లాక్‌ల సంఖ్య 123 కాగా, గ్రామీణ ప్రాంతాల్లో 1036 ఉన్నట్లు తెలిపారు. 12 మండలాలకు 1036 మంది, మున్సిపాలిటీకి 123 మంది ఎన్యూమరేటర్స్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. వీరిని మానిటరింగ్ చేయడానికి మున్సిపాలిటీకి 13 మంది, 12 మండలాలకి 104 మంది సూపర్‌వైజర్లను కేటాయించినట్లు తెలిపారు.

## బెల్ట్ షాపులను నియంత్రించాలని కలెక్టర్‌కు వినతి

జనగామ చౌరస్తా, నవంబర్ 5 : మద్యం విక్రయించే బెల్ట్ షాపును జిల్లాలో పూర్తిగా నివారించాలని కోరుతూ మంగళవారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు సీపీఎం జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ బెల్ట్ షాప్‌లతో జిల్లాలో మద్యం ఏరులై పారుతున్నదని తెలిపారు. జిల్లాలో మొత్తం 48 వైన్స్ షాపులుండగా, వాటికి అనుబంధంగా గ్రామాల్లో వేల సంఖ్యలో బెల్ట్ షాప్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిబంధనలు పాటించకుండా బెల్ట్ షాప్‌లకు మద్యం సరఫరా చేసే వైన్స్‌ల అనుమతి రద్దు చేయాలని కోరారు. లేకుంటే ఆందోళన నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బూడిద గోపి, శేఖర్, విజేందర్, కనకచారి, యాకన్న పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నర్సింహస్వామి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

దేవరుప్పుల/కొడకండ్ల, నవంబర్ 5: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం పరామర్శించారు. రామరాజుపల్లిలో బీఆర్ఎస్ నాయకుడు ఉప్పునూతుల ఆనంద్, చినమడూరులో యూత్ నాయకుడు కాముని నర్సింహస్వామి తల్లి లలిత అనారోగ్యంతో మృతి చెందారు. అప్పిరెడ్డిపల్లిలో ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు గడ్డం వెంకటయ్య క్యాన్సర్‌తో ఇటీవల మరణించారు. మృతుల చిత్రపటాలకు ఎర్రబెల్లి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోలుకొండలో బీఆర్ఎస్ నాయకులు నంగునూరి సురేశ్, కౌడగాని ప్రభాకర్‌ను పరామర్శించారు. కడవెండిలో బీఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కాడబోయిన స్వామి తల్లి లచ్చమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. దేవరుప్పులలో గీత కార్మికుడు ఊడుగు సత్యనారాయణ తాటి చెట్టుపై జారిపడి దవాఖానలో చికిత్స పొంది ఇంటికి రాగా దయాకర్‌రావు పరామర్శించారు. ఇదిలా ఉండగా కొడకండ్ల మండలం కడగుట్ట తండాకు చెందిన మాజీ వార్డు సభ్యులు శ్రీను తండ్రి జగ్గా ఇటీవల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు ఉన్నారు.

## రాష్ట్రంలో రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ సర్కారు

సమావేశంలో మాట్లాడుతున్న ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 5 : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానకాలం సీజన్‌లో రైతులకు పంట పెట్టుబడిగా 'రైతుభరోసా' నిధులు ఇవ్వలేదన్నారు. రూ.2 లక్షల లోపు పంట రుణాల మాఫీ పూర్తి కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు నిధులను ఏటా రెండు సార్లు రైతులకు అందజేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధాన్యం కొనుగోళ్లు సైతం సక్రమంగా జరగడంలేదన్నారు. గోదావరి నదిలో నీరున్నా చెరువులు, కుంటలను నింపడం లేదని రమణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, నాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, షబ్బీర్, గందమల్ల నరేందర్, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగడి వేలంలో రూ.84 లక్షల ఆదాయం

లింగాలఘనపురం, నవంబర్ 5: మండలంలోని నవాబుపేట కోదండరామస్వామి ఆలయానికి మంగళవారం అంగడి రహదారుల వేలం ద్వారా రూ.84 లక్షల ఆదాయం సమకూరింది. దీనికి సంబంధించిన వివరాలను ఆలయ ఈవో వంశీ విలేకరులకు తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంగడి వేలంలో నలుగురు పాల్గొన్నారని ఆయన తెలిపారు. వీరిలో నవాబుపేటకు చెందిన బూడిద రాజయ్యకు దక్కిందని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, సిబ్బంది రాజేందర్‌రెడ్డి, శ్రీను, రమేశ్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

చిల్పూరు,నవంబర్ 5 : మండలంలోని మల్కాపూర్, శ్రీపతిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ సరస్వతి మంగళవారం పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ వివరాలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై పిచ్చి మొక్కలను తొలగించాలి

రఘునాథపల్లి, నవంబర్ 5: మండలంలోని ఆయా గ్రామాల్లో రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లను తొలగించాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఠాకుర్ గణేశ్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాకు మంగళవారం వినతి పత్రం అందించారు. రహదారులకు ఇరువైపులా ముళ్ల చెట్లు ఉండడంతో రాత్రివేళల్లో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు.

## గ్రామాల్లో అభివృద్ధి పనులు పరిశీలించిన కేంద్ర బృందం

వడ్లకొండలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

జనగామ రూరల్, నవంబర్ 5 : ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి పనులు బాగున్నాయని కేంద్ర బృందం సభ్యులు జుబైర్ కివీస్, జెన్సీ లారెన్స్ అన్నారు. మంగళవారం మండలంలోని వడ్లకొండలో అమలు చేసిన అభివృద్ధి పనులతో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, ప్లాంటేషన్, సంపద వనాలు, సీసీరోడ్ల పురోగతిపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌డీవో చంద్రశేఖర్, డీపీఎం వినీత, సీటీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ఉప్పగల్లు సంపత్‌రెడ్డి, పంచాయతీ అధికారి మనోహర్ స్వామి పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**

స్టేషన్ ఘన్‌పూర్ : రెండు రోజుల్లో మండలంలోని మూడు గ్రామాల్లో 38 అంశాలపై కేంద్ర బృందం చేపట్టిన పరిశీలన ముగిసింది. సోమవారం తాటికొండ, చాగల్లులో, మంగళవారం అక్కపల్లిగూడెంలో ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనులను కేంద్ర బృందం ప్రతినిధులు జెన్సి లారెన్స్, జుబైల్ కీయూస్ పరిశీలించారు. నిరుపేదలకు వాటర్‌షెడ్ పథకం ద్వారా అందించిన రుణాల వివరాలను తెలుసుకున్నారు. నిమ్మతోటను, ఫీడర్‌చానల్‌ను, ల్యాండ్ లెవలింగ్ పనులను, రోడ్‌సైడ్ మొక్కలను, జీపీ క్యాష్ బుక్, ఈజీఎస్‌కు సంబంధించిన ఏడు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ చంద్రశేఖర్, డీపీఎం వినితారెడ్డి, ఇన్‌చార్జి డీపీఎం కవిత, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీవో ప్రేమయ్య, పీఆర్ ఏఈ రామకృష్ణారావు, పీఆర్ ఎస్‌డీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అవినాష్, వాటర్ షెడ్ పీవో వీరన్న, ఏపీయం కుమారస్వామి పాల్గొన్నారు.

## అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై రాజమౌళి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఏఎస్సై రాజమౌళి కోరారు. మంగళవారం స్థానిక బస్టాండు సమీపంలో ఆటో డ్రైవర్లకు, స్థానికులకు, ప్రయాణికులకు సీఐ జీ వేణు ఆధేశాల మేరకు నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాజమౌళి మాట్లాడుతూ గ్రామ శివారులో ఉండే కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. ఫోన్ ద్వారా ఓటీపీ నంబరు చెప్పాలని వచ్చే ఫోన్ కాల్స్‌కి సమాధానాలు చెప్పకూడదన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రవీందర్, పీసీలు మారుతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యే పల్లాతో బీఆర్ఎస్ నాయకులు

బచ్చన్నపేట, నవంబర్ 5 : జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనకయ్య, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, గుర్రాల నర్సిరెడ్డి, కర్ణాల వేణుగోపాల్, మామిడాల ఐలయ్య మండలంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ నెల 8న చిన్నరామన్‌చర్ల మాజీ ఎంపీటీసీ లలిత కుమారుడు అనిల్ రెడ్డి వివాహానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించారు.

## జిల్లాలో ఘనంగా నాగుల చవితి వేడుకలు

జఫర్‌గఢ్‌లో పూజలు చేస్తున్న మహిళలు

చిల్పూరు/దేవరుప్పుల/జఫర్‌గఢ్, నవంబర్ 5 : నాగుల చవితి సందర్భంగా చిల్పూరు మండలం చిన్న పెండ్యాలలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం భక్తులు పూజలు చేశారు. మహిళలు పుట్టలో పాలు పోసి నాగదేవతకు మొక్కులు చెల్లించారు. పాడి పంటలతోపాటు అందరూ బాగుండాలని కోరుతూ నాగదేవతకు పూజలు చేశారు. దేవరుప్పుల మండల కేంద్రంలో మంగడశవారం నాగుల చవితి వేడుకలను నిర్వహించారు. ఉప్పుల లలితా శర్మ నేతృత్వంలో పూజలు చేశారు. జఫర్‌గఢ్ మండలంలో నాగుల చవితి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు.

## పదో తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : డివిజన్ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సంపత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డీఈవో సూచనల మేరకు పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలోనే జనగామ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమురయ్య, ఎంఆర్‌సీ సిబ్బంది గిరి, లవన్, జ్యోతి, సునీత, శ్రీలత, వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు.

## రూ.8.17 లక్షల విద్యుత్ బకాయిల వసూలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5 : డివిజన్ కేంద్రంలో విద్యుత్ సిబ్బంది రెండు రోజుల్లో రూ.8.17 లక్షలు విద్యుత్ బకాయిలు వసూలు చేసినట్లు డీఈ రాంబాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి, చిల్పూరు, జఫర్‌గఢ్ మండలాలకు చెందిన సెక్షన్ సిబ్బంది 45 మంది సోమవారం రూ. 3.75 లక్షలు, మంగళవారం 4.42 లక్షలు బకాయిలు వసూలు చేశారని వివరించారు. 140 మంది విద్యుత్ వినియోగదారులు బకాయిలు చెల్లించకపోవడంతో వారి విద్యుత్ కనెక్షన్‌ను తొలగించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రాంబాబు, ఈడీఈ రణధీర్ రెడ్డి, టౌన్ ఏఈ పీ శంకర్, ఏఏవో రమేశ్; ఫోర్‌మెన్ రాజేందర్, ఎస్ఎల్ఐ రామాచారి, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఐలేశ్, లైన్‌మెన్ శ్రీధర్, పెద్దిరెడ్డి, కాలురాం పాల్గొన్నారు.

## రాములోరి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

లింగాలఘనపురం, నవంబర్ 5 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరొందిన జీడికల్